

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news




PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 83 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | గురువారం 20-08-2026 |
|---|---|---|---|---|---|

## వైసీపీ హయాంలో.. గ్రూప్-1 పరీక్షల్లో...

# భారీ అక్రమాలు..!!

**నిబంధనలను పక్కనపెట్టి ప్రైవేటు వ్యక్తులతో మూల్యాంకనం చేయించారు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో భారీగా అక్రమాలు జరిగాయని సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. నిబంధనలను పక్కనపెట్టి ప్రైవేటు వ్యక్తులతో మూల్యాంకనం చేయించారని ఆయన వ్యాఖ్యానించారు.

- రాజ్యాంగంలోని ఆర్టికల్ 315 ప్రకారం ఏపీపీఎస్సీ ఏర్పడింది
- రాష్ట్ర సర్వీసుల్లోకి వచ్చే అధికారులను గ్రూప్-1 పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారు
- ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలు సాధిస్తారని చెప్పారు..
- అలాంటి పరీక్షల్లో గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి
- ప్రజలు, ఉద్యోగార్థులు ఈ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది
- అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాలి
- భవిష్యత్తులో అక్రమాలు పునరావృతం కాకుండా ఏపీపీఎస్సీలో కట్టుదిట్టమైన వ్యవస్థ ఏర్పాటు
- 2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని తాను చాలాసార్లు చెప్పా...
- ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారు
- పదో తరగతి పరీక్షల జవాబు పత్రాలను అత్యంత భద్రత మధ్య పోలీసు ఎస్కార్ట్‌తో తరలిస్తాం
- గత ప్రభుత్వ హయాంలో నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించారు
- డిజిటల్ విధానాన్ని పక్కనపెట్టి మాన్యువల్ మూల్యాంకనం చేయాలని హైకోర్టు ఆదేశం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

..2వ పేజీలో



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగాయని సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 315 ప్రకారం ఏపీపీఎస్సీ ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర సర్వీసుల్లోకి వచ్చే అధికారులను గ్రూప్-1 పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారని, ఎంతో శ్రమించి అభ్యర్థులు



కెమెరా చేతబట్టి.. సీఎం చంద్రబాబు

# 'క్లిక్..క్లిక్..'

అసెంబ్లీ వద్ద ఫొటోగ్రాఫర్లను కలిసి వారికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు చంద్రబాబు కెమెరా పట్టుకుని వివిధ కోణాల్లో ఫొటోగ్రాఫర్లను ఫొటోలు తీస్తూ వారిని ఉత్సాహపరిచారు మనుషుల అనుభవాలను చిత్రాల్లో బంధించే ఫొటోగ్రాఫర్లకు నా హృదయపూర్వక అభినందనలు మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం నిజంగా గొప్ప అవకాశం స్ఫూర్తిని అందించే మరెన్నో చిరస్థాయి క్షణాలను కెమెరాల్లో బంధిస్తూ ముందుకు సాగాలి

..2వ పేజీలో



## మున్సిపల్ ఎన్నికలకు ఏపీ ప్రభుత్వం

# గ్రీన్ సిగ్నల్..!!

- రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనుంది
- 87 మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ఇప్పటికే పూర్తయ్యింది
- నవంబర్‌లో మరో 13 పాలక వర్గాల గడువు ముగియనుంది
- ఎన్నికల నిర్వహణకు ఏపీ ఎన్నికల సంఘంతో సమన్వయం చేసుకుంటోంది
- ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశం జారీ
- కోర్టు కేసుల కారణంగా 23 చోట్ల గతంలో ఎన్నికలు వాయిదా పడ్డాయి
- రాష్ట్రంలో అన్ని కలిపి 123 పట్టణ స్థానిక సంస్థలకు త్వరలో ఎన్నికలు
- ఓటర్ల జాబితా, వార్డుల విభజన, రిజర్వేషన్‌పై కసరత్తు ప్రారంభించింది

**పట్టణాల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్‌తోనే ఎన్నికలు నిర్వహించనుంది**

మున్సిపల్ ఎన్నికలకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనుంది. 87 మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ఇప్పటికే పూర్తయ్యింది. అయితే నవంబర్‌లో మరో 13 పాలక వర్గాల గడువు..

మున్సిపల్ ఎన్నికలకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనుంది. 87 మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ఇప్పటికే పూర్తయ్యింది. అయితే నవంబర్‌లో మరో 13 పాలక వర్గాల గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు ఏపీ ఎన్నికల సంఘంతో సమన్వయం చేసుకుంటోంది. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశం జారీ చేసింది. అయితే కోర్టు కేసుల కారణంగా 23 చోట్ల గతంలో ఎన్నికలు వాయిదా పడ్డాయి. రాష్ట్రంలో అన్ని కలిపి 123 పట్టణ స్థానిక సంస్థలకు త్వరలో ఎన్నికలు జరుగనున్నాయి. ఓటర్ల జాబితా, వార్డుల విభజన, రిజర్వేషన్‌పై ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. పట్టణాల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్‌తోనే ఎన్నికలు నిర్వహించనుంది. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో బీసీ రిసర్వేషన్‌లు అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహించనుంది. బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్ అమలు చేయనుంది.



ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు.

## డీఎంకే నేతల అవినీతి వివరాలు...

# నా దగ్గర ఉన్నాయి..!!

- ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు
- డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయి
- సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు..
- తనను బలవంతం చేసి.. ఆ ఫైల్స్ ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్
- 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు.. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు
- ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను... ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి : సీఎం విజయ్

తనను బలవంతం చేసి.. ఆ ఫైల్స్ ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ ప నుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అ ధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యు ల మధ్య వాగ్వివాదం

..2వ పేజీలో

## అభ్యర్థుల జీవితాలతో..

# ఆటలాడుకున్నారు..!!

**ప్రొఫెసర్లు చేయాల్సిన పని కార్మికులతో.. గ్రూప్-1లో భయంకరమైన అక్రమాలు..!!**

- పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం
- పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు
- ఏపీపీఎస్సీ చైర్మన్ ఆమోదం లేకుండా ఏ పనీ చేయకూడదు
- పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు
- ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారు?
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి:** వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని.. పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అ క్రమాలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మా ట్లాడారు. ఇష్టానుసారం వ్యవహరించారు.. "గ్రూప్-1పై నివేదికలు చూస్తే భయంకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధన లను పూర్తిగా ఉల్లంఘించారు. పేపర్లు దిద్దే బాధ్య తలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు. ఏపీపీ ఎస్సీ ఛైర్మన్ ఆమోదం లేకుండా

..2లో..

పల్లె సాక్షి
pallesakshi2022@gmail.com
గురువారం 20 ఆగస్టు, 2026

# వైసీపీ హయాంలో.. గ్రూప్-1 పరీక్షల్లో భారీ అక్రమాలు..!!

**(మొదటిపేజి తరువాయి)** ఉద్యోగాలు సాధిస్తారని చెప్పారు. అలాంటి పరీక్షల్లో గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజలు, ఉద్యోగార్థులు ఈ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఏపీపీఎస్సీలో కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని తాను చాలాసార్లు చెప్పానని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు. 2018లో గ్రూప్-1 సర్వీసులకు నోటిఫికేషన్ విడుదల చేయగా 1.14 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని చంద్రబాబు తెలిపారు. వారిలో 325 మందిని షార్ట్‌లిస్ట్ చేశారని చెప్పారు. పదో తరగతి పరీక్షల జవాబు పత్రాలను అత్యంత భద్రత మధ్య పోలీసు ఎస్కార్ట్‌తో తరలిస్తామని, అలాంటిది రాష్ట్రాన్ని పాలించే అధికారులను ఎంపిక చేసే పరీక్షల విషయంలో మరింత భద్రత ఉండాలని అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించారని ఆరోపించారు. గ్రూప్-1 పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో డిజిటల్ విధానాన్ని పక్కనపెట్టి మాన్యువల్ మూల్యాంకనం చేయాలని హైకోర్టు ఆదేశించినట్లు చంద్రబాబు తెలిపారు. అయినప్పటికీ కోర్టును తప్పుదోవ పట్టించేలా అఫిడవిట్లు దాఖలు చేసి వ్యవహరించారని ఆరోపించారు. కోర్టు ఉత్తర్వుల తర్వాత పరిస్థితిని సరిదిద్దుకోవాల్సి ఉండగా, హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం కోసం రూ.1.19 కోట్ల పనులకు ఉత్తర్వులు ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు కూడా చేశారన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలను పక్కనపెట్టి ప్రైవేటు వ్యక్తులకు మూల్యాంకన బాధ్యతలు అప్పగించారని సీఎం విమర్శించారు. గ్రూప్-1 అభ్యర్థులు రాసిన పరీక్ష పత్రాలను ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లు, సెక్యూరిటీ గార్డులతో మూల్యాంకనం చేయించారని సీఎం చంద్రబాబు ఆరోపించారు.

## అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారు..!!

**(మొదటిపేజి తరువాయి)** ఏ పనీ చేయకూడదు. పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులతో చేయించారు. ఈ మెయిల్, గూగుల్ డ్రైవ్, వాట్సప్‌లో వివరాలు షేర్ చేసుకున్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారు? మార్కులు తగ్గించడం.. పెంచడం ఇష్టం వచ్చినట్లు చేశారు. సీఎం ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు సెక్రటరీ పోస్టు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను కట్టడి చేశారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు. వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు.

**పరీక్ష రాసిన వ్యక్తిని పేపర్లు దిద్దేందుకు..** తొలుత హైదరాబాద్‌లో, రెండోసారి హాయ్‌లాండ్‌లో పేపర్లు దిద్దించారు. హైదరాబాద్‌లో ఎవాల్యుయేషన్ చేసిన వారిలో 25 మంది అనర్హులు. హాయ్‌లాండ్‌లో ఎవాల్యుయేషన్ చేసిన 66 మందీ అనర్హులే. మాన్యువల్ ఎవాల్యుయేషన్ జరగాలి.. డిజిటల్ మూల్యాంకనం వద్దని హైకోర్టు చెప్పింది. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు. ఫ్రీలాన్సర్ మహంకాళి రఘురామ్‌ను నియమించారు. 166 మందిలో 50 మంది డిగ్రీ లెక్చరర్లను వినియోగించారు. గ్రూప్-1 జవాబు పత్రాల్లో ఫ్లూయిడ్‌తో తప్పులు దిద్దకూడదు. కానీ.. 55 చోట్ల తప్పులు సరిచేశారు. 49వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు ప్రింట్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన లెక్చరర్‌ను కూడా పేపర్లు దిద్దేందుకు పిలిచారు. కోర్టులను పక్కదారి పట్టించేందుకు అధికారులతో తప్పుడు అఫిడవిట్లు వేయించారు. ఖర్చుల కోసం రూ.1.14 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో సిట్ ఏర్పాటైంది.

**వైకాపా హయాంలో అతిపెద్ద స్కామ్...** వైకాపా హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి.. పైరవీలకు దూరంగా ఉండాలి. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలి. చేసింది సరైనదే అని చెప్పే దమ్ము, ధైర్యం వైకాపా నేతలకు ఉందా? ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రతిభావంతులు నష్టపోతారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదీ" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## డీఎంకే నేతల అవినీతి వివరాలు నా దగ్గర ఉన్నాయి..!!

చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

## కెమెరా చేతబట్టి.. సీఎం చంద్రబాబు

# 'క్లిక్..క్లిక్..'

**అసెంబ్లీ వద్ద ఫొటోగ్రాఫర్లను కలిసి వారికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు**

**చంద్రబాబు కెమెరా పట్టుకుని వివిధ కోణాల్లో ఫొటోగ్రాఫర్లను ఫొటోలు తీస్తూ వారిని ఉత్సాహపరిచారు**

**మనుషుల అనుభవాలను చిత్రాల్లో బంధించే ఫొటోగ్రాఫర్లకు నా హృదయపూర్వక అభినందనలు**

**మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం నిజంగా గొప్ప అవకాశం**

**స్ఫూర్తిని అందించే మరెన్నో చిరస్థాయి క్షణాలను కెమెరాల్లో బంధిస్తూ ముందుకు సాగాలి**

**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు కెమెరా చేతబట్టి 'క్లిక్'మనిపించారు. వరల్డ్ ఫొటోగ్రఫీ డేను పురస్కరించుకుని అసెంబ్లీ వద్ద ఫొటోగ్రాఫర్లను కలిసి వారికి సీఎం శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు కెమెరా పట్టుకుని వివిధ కోణాల్లో ఫొటోగ్రాఫర్లను ఫొటోలు తీస్తూ వారిని ఉత్సాహపరిచారు. దీనికి సంబంధించిన ఫొటోలను సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "చరిత్రను రికార్డు చేస్తూ.. జ్ఞాపకాలను భద్రపరుస్తూ.. మనుషుల అనుభవాలను చిత్రాల్లో బంధించే ఫొటోగ్రాఫర్లకు నా హృదయపూర్వక అభినందనలు. వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం నిజంగా గొప్ప అవకాశం. వారి అంకితభావం, కళాత్మక ప్రతిభ, నిరంతర శ్రమ ఎన్నో చెప్పని కథలను ప్రతిబింబిస్తున్నాయి. సమాచారం, స్ఫూర్తిని అందించే మరెన్నో చిరస్థాయి క్షణాలను కెమెరాల్లో బంధిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నా" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఖర్గే అధ్యక్షతన ప్రారంభమైన సీడబ్ల్యూసీ సమావేశం.. హాజరైన అగ్రనేతలు

**ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం బుధవారం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సమావేశానికి పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ హాజరయ్యారు.**

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం బుధవారం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సమావేశానికి పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు సీడబ్ల్యూసీ సభ్యులు.. కేసీ వేణుగోపాల్, పి.చిదంబరం, వీరప్ప మొయిలీ, అంబికా సోనీ, జైరామ్ రమేశ్, సచిన్ పైలట్, దామోదర రాజనర్సింహ, దిగ్విజయ సింగ్, ఎన్.రఘువీర రెడ్డి, పల్లంరాజుతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో నీట్ పేపర్ లీక్‌తోపాటు విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్రంపై ఒత్తిడి పెంచే వ్యూహంపై ఈ భేటీలో చర్చించనున్నారని తెలుస్తోంది. అలాగే అయోధ్య రామమందిర విరాళాల 'చోరీ' ఆరోపణలపై పోరాటం చేసేందుకు ఈ సమావేశంలో కార్యాచరణకు రూపకల్పన జరగనుందని సమాచారం. మరోవైపు వచ్చే ఏడాది 7 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా అనుసరించాల్సిన వ్యూహంపై సమీక్షించనున్నారు. ఎన్నికలు జరిగే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, గోవా,



మణిపూర్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన అంశాలపై కూడా చర్చించనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేరళ సీఎం వీడీ సతీశన్, హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు హాజరయ్యారు. నీట్ పేపర్ లీక్ అంశంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోపాటు విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ దేశవ్యాప్త ఆందోళన చేపట్టింది. ఈ ఆందోళనకు విద్యార్థులతో ప్రతిపక్షాలు కూడా మద్దతు తెలిపాయి. దీంతో జులై 20వ తేదీన న్యూఢిల్లీలో ఛలో పార్లమెంట్ ర్యాలీకి కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చింది. దీంతో దేశ రాజధానిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అలాగే పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో యాంటీ పేపర్ లీక్ బిల్లుతోపాటు పలు కీలక బిల్లులకు ఆమోదముద్ర పడింది. అయితే ఛలో పార్లమెంట్ ర్యాలీలో విద్యార్థులపై భద్రతా దళాలు జరిపిన లాఠీ ఛార్జ్‌కు ఆదేశాలు ఎవరు ఇచ్చారో పార్లమెంట్‌లో స్పష్టమైన ప్రకటన చేయాలంటూ కేంద్రాన్ని ప్రధాన విపక్షం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. చివరకు ఆగస్టు 13వ తేదీన ఉభయ సభలు నిరవధిక వాయిదా పడ్డాయి. అయితే కేంద్ర ప్రభుత్వాన్ని ఎలాగైనా ఇరుకున పెట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అదీకాక ఈ ఏడాది జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేరళలో మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను ఎన్నికల సంఘం చేపట్టింది. దీని ప్రభావం వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో పార్టీ గెలుపు కోసం చేపట్టాల్సిన వ్యూహాల కోసం చేపట్టాల్సిన విధి విధానాలను ఈ సమావేశంలో ఖరారు చేస్తారనే చర్చ సాగుతోంది.

# కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు..

**ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.**




ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయపడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో రేపు(గురువారం) చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# సంపాదకీయం

## ప్రాణదాతలకు అండగా ఏపీ సర్కార్..!!

**అవయవదాన బిల్లుకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం..**

**తీరని శోకంలోనూ మరో ఎనిమిది మంది ప్రాణాలను నిలబెట్టే మహోన్నత సంకల్పం అవయవదానం. ఆ సమయంలో దాతల కుటుంబాలు చూపే త్యాగానికి సెల్యూట్ చేస్తూ.. వారికి అన్ని విధాలా అండగా నిలిచేందుకు ఏపీ సర్కార్ చారిత్రక ముందడుగు వేసింది. అవయవదానాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తూనే, అక్రమ వ్యాపారాల నడ్డివిరిచేలా రూపొందించిన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.**

ఒక కుటుంబానికి తీరని విషాదం ఎదురైనా, మరో ఎనిమిది మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపే దివ్యౌషధం అవయవదానం. బ్రెయిన్‌డెడ్ అయిన తమ వారిని కోల్పోయిన దుఃఖంలోనూ సమాజం కోసం ముందుకొచ్చే దాతల కుటుంబాలకు అన్నివిధాలా అండగా నిలిచేందుకు ఏపీ ప్రభుత్వం చారిత్రక అడుగు వేసింది. అవయవదాన ప్రక్రియను సులభతరం చేస్తూ, అక్రమ వ్యాపారాలకు కఠిన శిక్షలు విధిస్తూ రూపొందించిన ఆంధ్రప్రదేశ్ మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు - 2026కు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభలో ప్రవేశపెట్టారు.

**దాత కుటుంబాలకు రూ.లక్ష సాయం.. ఉద్యోగ భరోసా**

అవయవదానానికి ముందుకు వచ్చే కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను భారీగా పెంచాలని నిర్ణయించారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.10 వేల తక్షణ ఆర్థిక సాయాన్ని రూ.లక్షకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలనకు పంపినట్లు మంత్రి తెలిపారు. దాత కుటుంబాల ఆర్థిక పరిస్థితులను బట్టి, అర్హులైన కుటుంబ సభ్యులకు ఔట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. దాత పార్థివ దేహానికి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు.



**రాష్ట్రంలో 5,920 మంది నిరీక్షణ...** రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం వేలాది మంది ప్రాణాపాయ స్థితిలో అవయవాల కోసం ఎదురుచూస్తున్నారు.

కిడ్నీలు: సుమారు 3,000 మంది

కాలేయం: దాదాపు 2,000 మంది

గుండె: దాదాపు 100 మంది

పాంక్రియాస్: నలుగురు

నెల రోజుల పసికందుల నుంచి 90 ఏళ్ల వృద్ధుల వరకు జాబితాలో ఉండగా పదేళ్లలోపు చిన్నారులే 40 మందికి పైగా ఉన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్లే డిమాండ్‌కు తగిన సంఖ్యలో దాతలు ముందుకు రావడం లేదని ప్రభుత్వం గుర్తించింది.

**కొత్త చట్టంలోని కీలక సంస్కరణలు...** భార్య, భర్త, తల్లిదండ్రులు, పిల్లలు, తోబుట్టువులతో పాటు ఇకపై తాత, అవ్వ, మేనమామ, మేనత్తలను కూడా దగ్గరి బంధువుల పరిధిలోకి చేర్చారు. రెండు వేర్వేరు కుటుంబాల్లోని దాతలు, గ్రహీతలకు అవయవాలు సరిపోలకపోతే.. ఆ రెండు కుటుంబాలు పరస్పరం అవయవాలను మార్పిడి చేసుకునే చట్టబద్ధమైన వెసులుబాటు కల్పించారు. సరైన వైద్య పరిస్థితులు ఉంటే గుండె ఆగిపోయిన తర్వాత కూడా అవయవాలను సేకరించవచ్చు. దాత, గ్రహీతల వివరాల నమోదు, ప్రక్రియ పర్యవేక్షణకు గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టనున్నారు.

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు...** అవయవాల దానంలో ఎలాంటి దోపిడీ, అక్రమాలు జరగకుండా నిబంధనలను కఠినతరం చేశారు. అక్రమంగా అవయవం తొలగింపు: గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.20 లక్షల వరకు జరిమానా. అక్రమ వ్యాపారం, మధ్యవర్తిత్వం: 5 నుంచి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు భారీ జరిమానా. మైనర్ల నుంచి అవయవ సేకరణపై కఠిన ఆంక్షలు విధించడంతో పాటు విదేశీయులకు అవయవదానంపై ప్రత్యేక అనుమతులను తప్పనిసరి చేశారు.

**9కి చేరిన ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలు.. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం...** రాష్ట్రంలో అవయవ మార్పిడి కేంద్రాల సంఖ్యను 3 నుంచి 9కి పెంచినట్లు మంత్రి ప్రకటించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 12 టీచింగ్ హాస్పిటల్స్‌ను ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నారు. తిరుపతిలోని పద్మావతి హృదయాలయలో గత ఏడాదిలోనే 18 గుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా జరిగాయని గుర్తుచేశారు.

**అపోహలు వీడాలి.. ప్రాణాలు నిలపాలి...** ప్రజల్లో అపోహలను తొలగించేందుకు బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వంటి ప్రముఖులతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మరణం తర్వాత కూడా మరో ఎనిమిది మందిలో జీవించేందుకు దోహదపడే ఈ మహాదానంపై విస్తృత చైతన్యం తీసుకురావడమే ప్రభుత్వ సంకల్పం.

## కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ అంటే ఏమిటి? ఎప్పుడు ఇస్తారు..

**ఎలాంటి రక్షణ ఉంటుంది?**

కోర్టు ఇచ్చే ఇంజక్షన్ ఆర్డర్ అంటే.. ఒక వ్యక్తి లేదా సంస్థ మరో వ్యక్తి హక్కులకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకుండా కోర్టు విధించే చట్టపరమైన ఆంక్ష. ముఖ్యంగా ఆస్తి, భూమి, నిర్మాణాలు, ఒప్పందాలు, వ్యక్తిగత హక్కులు వంటి వివాదాల్లో ఇంజక్షన్ కోరుతూ కోర్టును ఆశ్రయిస్తుంటారు. వివాదంపై తుది తీర్పు వచ్చే వరకు పరిస్థితులు మరింత దిగజారకుండా చూడటమే దీని ప్రధాన ఉద్దేశం.



**ఇంజక్షన్ అంటే ఏంటి?..** సాధారణంగా ఒక వ్యక్తి తనకు చట్టబద్ధంగా ఉన్న హక్కుకు మరో వ్యక్తి భంగం కలిగిస్తున్నాడని భావిస్తే కోర్టును ఆశ్రయించవచ్చు. ఈ సమయంలో వివాదం పూర్తిగా పరిష్కారం అయ్యేలోపు ఎదుటి వ్యక్తి ఏదైనా చర్య తీసుకుంటే తనకు తీవ్ర నష్టం జరుగుతుందని కోర్టుకు వివరిస్తారు. అలాంటి పరిస్థితుల్లో కోర్టు.. 'ఈ కేసు తేలే వరకు ఈ పని చేయకూడదు' అంటూ ఆదేశాలు ఇవ్వవచ్చు. దీనినే ఇంజక్షన్ అంటారు. ఉదాహరణకు.. ఒక భూమిపై ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం ఉందనుకుందాం. ఒక వ్యక్తి ఆ భూమిలో నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తుంటే, మరో వ్యక్తి కోర్టును ఆశ్రయించి నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరవచ్చు. పరిస్థితులను పరిశీలించిన కోర్టు తగిన కారణాలు ఉన్నాయని భావిస్తే నిర్మాణం చేపట్టకుండా తాత్కాలిక ఇంజక్షన్ ఇవ్వవచ్చు.

**ఇంజక్షన్ ఆర్డర్‌తో ఎలాంటి రక్షణ ఉంటుంది?...** ఇంజక్షన్ ఆర్డర్‌లో కోర్టు నిర్దిష్టంగా ఏ చర్య చేయకూడదో పేర్కొంటుంది. ఉదాహరణకు.. వివాదాస్పద భూమిలోకి బలవంతంగా ప్రవేశించకూడదు. భూమిపై కొత్త నిర్మాణాలు చేపట్టకూడదు. ఆస్తిని విక్రయించకూడదు లేదా ఇతరులకు బదిలీ చేయకూడదు. ఆస్తి స్వరూపాన్ని మార్చకూడదు. ఎదుటి వ్యక్తి ప్రశాంతంగా ఆస్తిని వినియోగించడంలో జోక్యం చేసుకోకూడదు. ఫలానా వ్యక్తుల గురించి మీడియాలో, సోషల్ మీడియాలో ప్రచారం చేయకూడదు. కోర్టు ఆదేశించిన ఇతర చర్యలకు విరుద్ధంగా వ్యవహరించకూడదు. అయితే ప్రతి ఇంజక్షన్ ఆర్డర్‌లో ఒకే రకమైన ఆంక్షలు ఉండవు. కేసు స్వభావాన్ని బట్టి కోర్టు విధించే షరతులు మారుతాయి.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర...
# మరువలేనిది : ఎంపీ బస్తిపాటి నాగరాజు

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ...అందరికీ అండగా ఉంటానన్న ఎంపీ

**కర్నూలు, ఆగస్టు 19, ప్రభ మనం :** జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని పార్లమెంట్ సభ్యులు



బస్తిపాటి నాగరాజు అన్నారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీపీజేఏ) జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని మీడియా రూం ముందు ఏర్పాటు చేసిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు తో పాటు ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహేష్ గౌడ్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఈ. ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి పాల్గొన్నారు. ముందుగా ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి ఎంపి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. జర్నలిస్టులు రాసే





వార్తలకు ఫోటో ప్రాణం అన్నారు. ఒక్క ఫోటో వార్త మొత్తం చెప్పేస్తుందని, అంతేకాక కోట్లాది మందిని కూడా కదిలిస్తుందని చెప్పారు. ప్రపంచం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా.. ఫోటో జర్నలిస్టులకు మాత్రం విలువ తగ్గదన్నారు. మంచి ఫోటోలు తీసే వారికి ఎప్పటికీ సమాజంలో, మీడియాలో ఆదరణ ఉంటుందన్నారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ప్రధాని ఫోటో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యం ఇస్తారని, వారు ఫోటోలు తీసుకొని వెళ్లిన తర్వాతే మిగతా కార్యక్రమాలు మొదలవుతాయన్నారు. కర్నూలు లో కూడా చాలా మంది



సీనియర్ ఫోటో జర్నలిస్టులు రాయలసీమ దుర్భిక్షం, కరువు, కాటకాలపైన, వరదలు, సమస్యలు, ఇబ్బందులు, అవినీతి, అక్రమాల పైన ఎన్నో ఫోటోలు తీయడం జరిగిందన్నారు. ఎంతో మందికి ఉత్తమ జర్నలిస్టుగా అవకాశం లభించిందన్నారు. కనుక జర్నలిస్టులకు, ఫోటో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. అలాగే రైల్వేలలో జర్నలిస్టులకు రాయితీ ఉండేదని, కరోనాలో అది రద్దు చేసినట్లు తన దృష్టికి తెచ్చారని, తప్పకుండా ప్రధాని దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. అనంతరం సీనియర్ ఫోటో గ్రాఫర్స్ ను ఎంపీ, డీడీ ఘనంగా సన్మానించారు. అలాగే ఫోటో జర్నలిస్టులు ఎంపీ, డీడీని, ఏపీయూడబ్ల్యూజే నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగేశ్వర రావు, బీ మల్లికార్జున, నాయకులు హరికృష్ణ, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

---

### చిన్నతుంబలం గ్రామ టిడిపి అధ్యక్షులు...
# గృహప్రవేశం వేడుక

**చిన్నతుంబలం టిడిపి గ్రామ అధ్యక్షులు నరసింహులు గృహప్రవేశం కు ముఖ్యఅతిథిగా టిడిపి ఇన్చార్జి యన్. రాఘవేంద్ర రెడ్డి**

**పెద్దకడబూరు ఆగస్టు 19 (పల్లెసాక్షి )** పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్న తుంబలం టిడిపి గ్రామ అధ్యక్షులు నరసింహులు నూతన గృహప్రవేశం వేడుకలను





బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ గృహప్రవేశం వేడుకలు సందర్భంగా మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు బసల దొడ్డి ఈరన్న, ముత్తిరెడ్డి, సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప,టిడిపి మండల కార్యదర్శి కురువ పూజారి ఈరన్న,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోట్రూ రామాంజనేయులు,కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ,సతీష్ నాయుడు,కోసిగి మండల అధ్యక్షులు పల్లె పాడు రామిరెడ్డి,అర్లబండ సొసైటీ చైర్మన్ నడిగేని ఆయన్న,మంత్రాలయం మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మాలపల్లి మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ చావిడి వెంకటేష్,డైరెక్టర్ మాలపల్లి లక్ష్మయ్య,దశరత్ రాముడు,తలారి అంజి,సత్యన్న,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.గృహప్రవేశంకు వచ్చిన అతిథులుకు శాలువా పులుమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామ అధ్యక్షు లు నరసింహులు ఏర్పాటు చేసిన ఆతిథ్యంను స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు చంద్ర, డీలర్ నాగప్ప,ఏక్ హనుమంతు,నాగేష్, సుక్కుర్,టీడీపీ కార్యకర్తలు,ఎస్ ఐ మారుతి తదితరులు పాల్గొన్నారు.

---

### యాగంటిలో రాజకీయ ప్రకంపనలు ఈఓపై
# వైఎస్సార్సీపీ నేతల నిప్పులు

**రాజకీయాలు చేయాలంటే ఉద్యోగానికి రాజీనామా చేయండి**

**స్థల కబ్జా ఆరోపణలపై కాటసాని, మల్కిరెడ్డి ఎదురుదాడి**

**ప్రాణహాని అంటున్నారు. ఎవరి నుంచి? పేరు చెప్పాలి**

**అన్నదానం పేరుతో వసూళ్లు ఎవరు చేస్తున్నారు**

**యాగంటి దేవస్థాన వ్యవహారాలపై సమగ్ర విచారణకు డిమాండ్**

**బనగానపల్లె, ఆగస్టు 19 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం యాగంటి దేవస్థానం కేంద్రంగా రాజకీయ వేడి రాజుకుంది. ఈఓ పాండురంగారెడ్డి రాజకీయాలుచేస్తు





న్నారంటూ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని తిరుపాల్‌రెడ్డి, మల్కిరెడ్డి దస్తగిరిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. యాగంటి శ్రీఉమా మహేశ్వరనిత్యాన్నదాన సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈఓపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ పలు ఆరోపణలు చేశారు. ఉద్యోగంలో ఉండి రాజకీయాలు చేయడం కాదురాజకీయాలపై ఆసక్తి ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి రంగంలోకి రండిఅంటూ ఈఓను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్థలం కబ్జా చేశారంటూ ఈఓ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సర్వే నంబర్ 5లోని భూమిని 1996లో కొనుగోలు చేసి యాగంటి రూరల్ డెవలప్‌మెంట్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన విషయం ఈఓకు తెలియదాఅంటూ ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. యాగంటి చరిత్ర మాకు చెప్పాల్సిన అవసరం లేదు యాగంటి దేవస్థానం ఎవరి హయాంలో అభివృద్ధి చెందిందో భక్తులకు, ప్రజలకు తెలుసన్నారు. అన్నదాన సత్రాలకు స్థలాలను ఉచితంగా ఎవరు సమకూర్చారో కూడా ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. ఈఓ తనకు ప్రాణహానిఉందంటున్నారు. మరి ఎవరి నుంచి ప్రాణహాని ఉందో స్పష్టంగా చెప్పాలి' అంటూ నిలదీశారు. ఆరోపణలు చేస్తే ఆధారాలతో మాట్లాడాలనిడిమాండ్‌చేశారుఅన్నదానం పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నదెవరుభక్తుల నుంచి అన్నదాన కార్యక్రమాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నది ఎవరు? అని ప్రశ్నించారు. దేవస్థానంలో అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపిస్తూఆలయ పరిపాలన, అభివృద్ధి, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యాగంటి దేవస్థానం అభివృద్ధి గురించి మాకు చెప్పేది నువ్వా అంటూ ఈఓపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, బెడదల చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్‌లో చేరిన కుప్పం మైనారిటీ నేతలు

**కుప్పం :** పట్టణానికి చెందిన ఇద్దరు మైనారిటీ వర్గాల నేతలు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం చిత్తూరు జిల్లాలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ కమలాకర్, డీసీసీ అధ్యక్షుడు రమేష్‌బాబు సమక్షంలో ఇమ్రాన్, రహమతుల్లా కాంగ్రెస్ కండువాలు కప్పుకు న్నారు. ఈ సందర్భంగా కుప్పం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల గోపి మాట్లాడుతూ.. కుప్పం పట్టణానికి చెందిన ఇమ్రాన్, రహమతుల్లా తమ టీడీపీ సభ్యత్వాలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వారు పార్టీలో చేరారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన నేతలను జిల్లా నాయకులు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# కర్నూల్ లో శాశ్వత హైకోర్టు ఏర్పాటు చేయాలి

**అవసరమైతే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం**

**బనగానపల్లె బార్ అసోసియేషన్ విధుల బహిష్కరణ**

**బనగానపల్లె ఆగస్టు 19 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం జిల్లా కేంద్రం కర్నూల్ లో శాశ్వత హైకోర్టు ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారని అయినా అధికారం



చేపట్టి 24 నెలలు కావస్తున్న ఇంకా వీటి పట్ల జాప్యం చేస్తున్నారని బనగానపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు వారు బుధవారం కోర్టు విధులనుబహిష్కరించారు. నేటి నుండి 21వ తేదీ వరకు కోర్టు విధులను బహిష్కరిస్తున్నామని వెంటనే ముఖ్యమంత్రి స్పందించి హైకోర్టు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారుకర్నూల్లో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ మద్దతుకు నిరసనగా ఈ కీలక నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు రాయలసీమ ప్రాంత న్యాయవాదులు 1992 నుండి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలు జిల్లా కేంద్రంలో హైకోర్టు ఏర్పాటు కోసం గతంలో పలుసార్లు ధర్నాలు నిర్వహించామని అప్పటి సమయంలో తాము అధికారులకు వచ్చిన వెంటనే శాశ్వత హైకోర్టు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.అలాగే గత నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పత్తికొండ పర్యటన సందర్భంగా తాము వెంటనే కర్నూలు జిల్లా కేంద్రంలో శాశ్వత హైకోర్టు మంజూరు చేస్తామని ప్రకటించారు కానీ శాశ్వత బెంచుకు బదులుగా క్యాంపు బెంచ్ ఏర్పాటు చేస్తామని పత్రికలలో వార్తలు ప్రచురించడం చాలా బాధాకరమనిన్యాయవాదులుపేర్కొన్నారురాయలసీమ ప్రజలు మరియు న్యాయవాదుల ఆకాంక్ష మేరకు వెంటనే శాశ్వత హైకోర్టు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా న్యాయవాదులు డిమాండ్ చేశారు.శాశ్వత కోర్టు ఏర్పాటులో ప్రభుత్వం జాప్యం విడనాడాలని అవసరమైతే ఈ విషయం ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తామని న్యాయవాదులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పరశురాం రెడ్డి అబ్దుల్ ఖైర్. జెన్ ప్రసాద్.. బార్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాసమూర్తి... ఎం రఘురాం రెడ్డి.. టి శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు

---

### ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో పెద్దాయన
### వై. సీతారామరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి
# ప్రత్యేక పూజలు

**భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న క్షేత్రం ఉరుకుంద**

**ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారికి మొక్కులు**

**వైభవంగా సాగిన పూజా కార్యక్రమాలు, ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు**

**కౌతాళం, టుడే పల్లెసాక్షి, ఆగస్ట్,19 :** మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని కౌతాళం మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుందు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ లక్ష్మీ ఉరుకుంద ఈరన్న స్వామివారిని పెద్దాయన వై. సీతారామరెడ్డి, మంత్రాలయం శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు, స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి, అశ్వత్థ వృక్షానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను నాయకులకు అర్చకులు అందజేసి వేదాశీర్వచనం అందించారు.





---

### జర్నలిస్టులకు రైల్వే రాయితీ విషయం
# ప్రధాని దృష్టికి తీసుకెళతా

**అమలయ్యేందుకు తప్పకుండా కృషి చేస్తా... ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎంపీకి వినతి పత్రం అందజేత**

**కర్నూలు, ఆగస్టు 19,టుడే పల్లెసాక్షి :** కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టు రైల్వే రాయితీని పునరుద్ధరించాలని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈఎన్.రాజు, రాష్ట్ర సమితి సభ్యుడు వైవీ కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి కోరారు. ఈ మేరకు కర్నూలు జిల్లా కేంద్రంలోని సమాచార శాఖ కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1959 నుంచి జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ ఛార్జీల 50 శాతం రాయితీ అప్పటి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తూ వచ్చిందన్నారు. 2010 లో జర్నలిస్టులతో పాటు వారి భార్య, పిల్లలకు కూడా రాయితీని వర్తింపజేశారన్నారు. అయితే కరోనా సమయం లో



జర్నలిస్టుల తో పాటు అందరికి రాయితీలు రద్దు చేశారన్నారు. అయితే కరోనా తగ్గిన తర్వాత ఒక్క జర్నలిస్టు రాయితీ మాత్రం రద్దు నుంచి మినహాయింపునకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రధానితో చర్చించి రైల్వే రాయితీ తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎంపీ స్పందిస్తూ.. జర్నలిస్టుల రైల్వే రాయితీ సమస్యను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళతానని, 20వ తేదీ సికింద్రాబాద్ లో కేంద్ర మంత్రులు, ఎంపీలతో కీలక సమావేశం ఉందని, ఈ విషయాన్ని అక్కడ ప్రస్తావించి న్యాయం చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామిచ్చారు. జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు కూడా కూటమి చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో నగర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగేశ్వర రావు, బీ మల్లికార్జున, నాయకులు హరికృష్ణ, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ, జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

కర్నూలు నంద్యాల

# క్లస్టర్ ఇన్‌చార్జినే ఎమ్మెల్సీగా చేసిన ఘనత టీడీపీది

## వడ్డెర,దళిత,సామాజిక వర్గ నేతలకు ఎమ్మెల్సీ పదవులు కేటాయించడంపై బొగ్గుల, తిక్కన్న కార్తికేయ హర్షం

**పెద్దకడబూరు ఆగస్టు 19 (పల్లెసాక్షి ):** సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత,గౌరవం కల్పిస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని బుధవారం టీడీపీ నాయకులు బొగ్గుల కార్తికేయ అన్నారు.మంత్రాలయం నియోజకవర్గం ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి,టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం,పెద్దకడబూరు నందు ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా బొగ్గుల కార్తికేయ మాట్లాడుతూ,టీడీపీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పనిచేస్తూ, క్లస్టర్ ఇన్‌చార్జిగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవి గారిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం సామాన్య కార్యకర్తలకు దక్కిన గొప్ప గౌరవమని అన్నారు."కార్యకర్తే పార్టీకి బలం.. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు" అనే అధినేత మాటలను కూటమి ప్రభుత్వం చేతల్లో చూపించిందనిఆయన తెలిపారు.పార్టీ అభివృద్ధి,విజయమే లక్ష్యంగా నిరంతరం పనిచేసిన రమాదేవికి ఎమ్మెల్సీ పదవి దక్కడం ద్వారా టీడీపీలో నిజాయితీగా, అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందనే నమ్మకం మరింత బలపడిందన్నారు. అలాగే,టీడీపీ సీనియర్ నేతగా ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి నిస్వార్థ సేవలందిస్తూ, పార్టీ తరఫున ప్రజా సమస్యలపై నిరంతరం తన గళాన్ని వినిపించిన దళిత నాయకుడు వర్ల రామయ్య ని ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం సామాజిక న్యాయానికి టీడీపీ ఇస్తున్న



ప్రాధాన్యతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.వడ్డెర,దళిత సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు ఎమ్మెల్సీ పదవులు కల్పించడం ద్వారా సామాన్య కార్యకర్తలను సైతం ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దే రాజకీయ సంస్కృతి టీడీపీకే సొంతమని బొగ్గుల కార్తికేయ అన్నారు.ఇదే విధంగా ఒక ఎంపీటీసీ స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన బస్తిపాటి నాగరాజును కర్నూలు పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించి దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్‌లోకి పంపిన ఘనత కూడా టీడీపీకే దక్కుతుందని తెలిపారు.టీడీపీ అంటేనే బడుగు,బలహీన వర్గాల పార్టీ అని,విద్య,ఉద్యోగ,రాజకీయ,ఉపాధి రంగాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ అంబేద్కర్ కలలుగన్న సమసమాజ నిర్మాణం దిశగా టీడీపీ ముందుకు సాగుతోందని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని కేవలం మాటల్లో కాకుండా పదవులు, అవకాశాలు, ప్రాధాన్యతల రూపంలో ఆచరణలో చూపిస్తోందని పేర్కొన్నారు.భవిష్యత్తులోనూ అన్ని వర్గాలకు సముచిత గౌరవం,సమాన అవకాశాలు కల్పిస్తూ సామాజిక న్యాయం సాధించే దిశగా టీడీపీ మరింత ముందుకు సాగుతుందని కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల కార్తికేయ తెలిపారు.కష్టపడే కార్యకర్తకు గుర్తింపు,బడుగు బలహీన వర్గాలకు గౌరవం,అన్ని వర్గాలకు సామాజిక న్యాయం ఇదే తెలుగుదేశం పార్టీ విధానం అని ఆయన స్పష్టం చేశారు.

### వామ్మో...దోమల బెడదను...

# భరించలేము...!!

**రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడి**

**నిద్రలేక జాగరణ చేయాల్సిందే.**

**పసి పిల్లలు, బాలింతలు..నిదుర లేక అగచాట్లు...**

**పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

**పెద్దకడుబూరు, ఆగస్టు,19,టుడే పల్లెసాక్షి :** మండల పరిదిలోని ఆయా గ్రామాల్లో చీకటి పడితే చాలు.విద్యుత్ అంతరాయం ఏర్పడి వామ్మో...దోమల బెడదల నుండి మేము భరించలేమంటూ ప్రజలు అస్తవ్యస్తలు పడుతున్నారు. అయితే మాత్రం గ్రామాల్లో



మురికి కాలువలో డ్రైనేజీలు, పూడిక నిండిపోయి విషపురుగులు మరియు దోమల కాటుకు గురై అంటురోగాలకు బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ ను మురికి కాలువలో చల్లడం లేనందున మరింత దోమలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు తెలిపారు. ఈ దోమలు కుట్టడం వల్ల పసిపిల్లలు, బాలింతలు నిద్ర లేక ప్రతిరోజు జాగరణ చేయాల్సిందేననీ అంటున్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం గ్రామాల్లో పేరుకు పోయిన చెత్త చెదారంతో పాటు డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తొలగించకపోవడంతో అలాగే సాయంత్రం గ్రామాల్లో పాగింగ్ చేయకపోవడంతో దోమలు విపరీతంగా ఉన్నాయన్నారు.అయితే ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన చిత్తచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ ని వేసి దోమలను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు. అయితే ఈ వార్తకు ప్రభుత్వ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి....?

### మన లక్ష్యం ఒక్కటే - ప్రతి ఇల్లు తెలుగుదేశం కుటుంబంతో

# అనుసంధానం కావాలి

**ప్రతి గడపకు తెలుగుదేశం - 100% ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టాలి**

**టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున**

**పెద్దకడబూరు ఆగస్టు 19(పల్లెసాక్షి):** పెద్దకడుబూరు మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు,బూత్ ఇన్‌చార్జిలు,కార్యకర్తలు మనమందరం ఎంతో



ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ప్రస్తుతం మరింత వేగం పుంజుకుందని టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న వివిధ గ్రామ టీడీపీ ముఖ్య నాయకులు ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ,ప్రతి గ్రామంలోని మిగిలిన ఇళ్లను కూడా సందర్శించి కార్యక్రమాన్ని 100% పూర్తి చేయాలని కోరారు. అలాగే కొన్ని గ్రామాలు,బూత్‌లు ఇప్పటికే చివరి దశకు చేరుకున్నాయిని వాటిని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలి. చివరి దశలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు.ప్రతి గ్రామంలో బూత్ ఇన్‌చార్జిలతో సమన్వయం చేసుకుని,గ్రామంలోని నాయకులు,కార్యకర్తలందరూ కలిసి ప్రతి ఇంటినీ సందర్శించాలని ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు,వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత నాయకుల దృష్టికి తీసుకెళ్లాలి.అదే విధంగా మై టీడీపీ యాప్ లో ప్రతి ఇంటి సందర్శనను తప్పనిసరిగా నమోదు చేసి,ప్రతి గ్రామం,ప్రతి బూత్‌లో 100% ఇంటి సందర్శనలు పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ గట్టి ప్రయత్నం చేయాలని వారన్నారు.ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు ప్రజలకు,తెలుగుదేశం పార్టీకి మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే ఒక గొప్ప బాధ్యత కాబట్టి ప్రతి గ్రామ నాయకుడు,ప్రతి బూత్ ఇన్‌చార్జి,ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ కుటుంబ సభ్యులును వారు కోరారు.

### డి.నారాయణ రెడ్డి డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ కోర్సులకు

# దరఖాస్తులు చేసుకోండి

:-నారాయణరెడ్డి (కరస్పాండెంట్)

**పాములపాడు,పల్లెసాక్షి, ఆగస్టు,19** మండల కేంద్రమైన పాములపాడులోని, డి నారాయణ రెడ్డి డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని



కరస్పాండెంట్ దుగ్గెంపూడి.నారాయణరెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అన్నారు కనుక మా కళాశాలలో బి.ఎ. హానర్స్ (హిస్టరీ), బి.ఎ. హానర్స్ (స్పెషల్ ఉర్దూ), బీకాం హానర్స్ (కంప్యూటర్ అప్లికేషన్), బీఎస్సీ హానర్స్ (బాటని), బీఎస్సీ హానర్స్ ఎమ్.ఎల్.టి (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), బిఎస్సి హానర్స్ (కంప్యూటర్ సైన్స్) డిగ్రీ కోర్సులకు రెగ్యులర్ ఇంటర్ విద్యార్థులు ఎవరైనా సరే దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మా డిగ్రీ కాలేజీ రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ సంస్థ అని అన్నారు.కనుక ఆసక్తి ఉన్న విద్యార్థులు పాములపాడులోని, ఆత్మకూరు వైపు ఉన్న, కే.జీ.రోడ్డు ప్రక్కన మా డిగ్రీ కళాశాలకు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు కరస్పాండెంట్-944 100 0034, 9441000035 నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చు అన్నారు.

### కోసిగి ప్రభుత్వ జూనియర్ కాలేజీ

# గెస్ట్ ఫ్యాకల్టీ..

**కోసిగి టుడే (పల్లె సాక్షి) ఆగస్టు 19 :** (తెలుగు, ఇంగ్లీష్, ఎకనామిక్స్, సివిక్స్) ఎంపికలో అన్యాయం జరిగింది. ఆరోపణ ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని నమ్మించి, స్థానికులను



కాదని వేరే ప్రాంతాల వారికి ఉద్యోగాలు ఇచ్చారు. బాధితులు: కాలేజీలో 15 ఏళ్లుగా పనిచేస్తున్న గోపాల్, అలాగే రాజు అనే పాత అధ్యాపకులకు అవకాశం ఇవ్వలేదు. బాధ్యులు ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి రాజకీయ ఒత్తిళ్లకు లొంగి స్థానికులకు ఒక్కరికి కూడా పోస్ట్ ఇవ్వలేదని ఆరోపణ.డిమాండ్: ఈ నిర్ణయం వల్ల మండలం వెనుకబడిపోతుందని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు..

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ఉయ్యాలవాడ, ఆగస్టు 19:( టుడే పల్లె సాక్షి)** మండలంలోని సర్వాయిపల్లె, పెద్దయమ్మనూరు, బోడెమ్మనూరు, కాకరవాడ గ్రామాలలో ఎంపీడీవో నాగలక్ష్మమ్మ బుధవారం పోలింగ్ కేంద్రాలను




పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, వికలాంగులకు ర్యాంపు సౌకర్యం పదివేల వాటిని పరిశీలించారు. ఆయా కేంద్రాలలో గుర్తించిన సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని ఎంపీడీవో స్పష్టం చేశారు

### నూతనంగా శివలింగేశ్వర స్వామి

# దేవాలయం ప్రారంభోత్సవం

**శివలింగేశ్వర స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం**

**ప్రత్యేకంగా హోమం ద్వారా దేవాలయం కు పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు**

**ఉదయం వేద మంత్రోక్షణ ద్వారా ప్రత్యేక హోమం ..ప్రధాన ఆలయ అర్చకులు పంచలింగేశ్వర స్వామి**

**గవిగట్టు గ్రామంలో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు**

**పెద్దకడబూరు,ఆగస్టు 19( పల్లెసాక్షి ):** మండలంలోని గవిగట్టు గ్రామంలో వెలసిన నూతనంగా శివలింగేశ్వర





స్వామి దేవాలయం మరియు నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ధనుర్లగ్న శుభ ముహూర్తమున పండితులు వేద మంత్రాలు పఠిస్తుండంగా ఆలయ,గ్రామ పెద్దల సమక్షంలో అశేష భక్తవాహిణి నడుమ కన్నుల పండుగగా జరిగింది.ఇందులో ప్రత్యేకంగా హోమం ద్వారా దేవాలయం కు పూజలు నిర్వహించడంతోపాటు ఉదయం 10:00కు వేద మంత్రోక్షణ ద్వారా ప్రత్యేక పూజలతో శివలింగేశ్వర స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు పంచలింగేశ్వర స్వామి తెలిపారు.మరి ముఖ్యంగా శిల్ప దారుడు గోపాల స్వామి, దేవాలయం కమిటీ సభ్యులు ఉప్పర మునిస్వామి,బసవరాజు గోవింద్



రాజులు,డీలర్ కోసి హనుమంతు,ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పర ఈరన్న,గ్రామ పెద్ద మారే ఈరన్న, బజారి,నరసింహులు నర్సిరెడ్డి, బంగారయ్య, మారే దాసప్ప, తిక్కయ్య, శాంతప్ప,పూజారి గంగరాజు, హనుమంతు మల్ల గాని చిన్న రంగయ్య,బిగ్ బాస్,లైటింగ్ కోసిగి రాగయ్య, కళ్ళు బంగారయ్య వీరి సమక్షంలో నూతనంగా ఏర్పాటుచేసిన శివలింగేశ్వర స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగిందని గ్రామ పెద్దలు తెలియజేశారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం భాగంగా బుధవారం చిన్నారులు కలసాలు చేత బూని విశేషంగా ఆ కొట్టుకున్నారు.ఆ చిన్నారులను తల్లిదండ్రులు స్వామివారి ధ్వజస్తంభ ప్రతిష్టకు అతి సుందరంగా సిద్ధం చేసి కలసాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా శివలింగేశ్వర స్వామి దేవాలయం



చేరుకున్నారు.అనంతరం వేద పండితులు ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవముకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం కాల్చిన అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు గ్రామ ఆడపడుచులు గావించుకున్నారు. శివలింగేశ్వర స్వామి నూతనంగా ఏర్పాటు చేసిన దేవాలయం,అలాగే నూతన ధ్వజ స్తంభ ప్రతిష్టాపనకు వచ్చిన భక్తాదులకు,వివిధ గ్రామాలను నుండి వచ్చిన భక్తులకు శివలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ బృందం, గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని స్వామి భక్త బృందం,గ్రామ పెద్దలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ నాగరాజు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,శివలింగేశ్వర స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com